గిరిజన రైతులకు 5 టన్నుల రాజ్మా విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం గాలికొండ పంచాయతీ సప్పర్లలో బుధవారం గిరిజన రైతులకు 5 టన్నుల రాజుమా విత్తనాలను పంపిణీ చేశారు. గాలికొండ, ఎ.దారకొండ పంచాయతీ పరిధిలోని 500 మంది గిరిజన రైతులకు ఒక్కొక్కరికి 10 కేజీల చొప్పున రాజుమా విత్తనాలను ఉచితంగా కూటమి నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మధుసూధనరావు, సచివాలయ సిబ్బంది బాలరాం, శ్రీనివాస్, గాలికొండ ఎంపిటిసి బుజ్జిబాబు, కూటమి సభ్యులు గెమ్మెలి చంద్రరావు, పండ రామకృష్ణ, కె.భీమన్న, పాంగి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కోలుకున్న విద్యార్థులను పాఠశాలకు తరలింపు

విశాలాంధ్ర - డుంబ్రిగూడ : మండలంలోని జాముగుధ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థిణులు సంపూ ర్ణంగా కోలుకోవడంతో పాఠశా లకు తరలించడం జరిగిందని మండల గిరిజన సంక్షేమశాఖ సహాయ అధికారి (ఏటిడబ్ల్యూ) మల్లికార్జునరావు తెలిపారు. గతనెల 30న కలుషిత ఆహారంతో అస్వస్థతకు గురయ్యారని, బాధిత విద్యార్థులకు వైద్య చికిత్సలను అందించేందుకు అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించడం జరిగిందని చెప్పారు. నాలుగు రోజుల్లో దశలవారీగా కోలుకున్న విద్యార్థినిలను పాఠశాలకు తరలించగా, మిగిలిన విద్యార్థినిలు కోలుకోవడం తో పాఠశాలకు తరలించామని అన్నారు. అందరూ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి పాఠశాలకు చేరుకున్నారని. కేజీహెచ్ కు తరలించకుండా స్థానిక ఆసుపత్రిలోనే విద్యార్థినిలు కోలుకున్నారని ఆయన పేర్కొన్నారు.

వీధి దీపాలను ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - డుంబ్రిగూడ : అరుకు పంచాయతీ కేంద్రంలో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచి వెంకట రాజు కోరారు. ఆరు నెలలుగా పంచాయతీ కేంద్రంలోని ప్రధాన మార్గాల్లో వీధి దీపాలు లేక చీకట్లో గిరిజనులు పడుతున్నారని ఆయన చెప్పారు. అరకు పాడేరు ప్రధాన రహదారికి అనుకుని జాతీయ రహదారి కావడంతో రాత్రుల్లో వీధి దీపాలు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీపాలు లేక చోరీలు జరుగుతున్నాయని చెప్పారు. రాత్రుల్లో బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి గిరిజనులు ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి అరుకు పంచాయతీ కేంద్రంలో నీధి దీపాలను ఏర్పాటు చేసి దొంగతనాల నివారణకు అడ్డుకట్ట వేయాలని ఆయన తెలిపారు.

20వేల మంది గిరిజనులకు కంటి పరీక్షలే లక్ష్యం

ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్ స్పష్టం

విశాలాంధ్ర-హుకుంపేట : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 20వేల మంది గిరిజనులకు కంటి పరీక్షలు చేయడమే లక్ష్యమని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ స్పష్టం చేశారు. బుధవారం మండలం పరిధిలో గల తీగవలస పంచాయతీ ఓలు బెడ్డ గ్రామంలో నిర్వహించిన కళ్లద్దాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి అద్దాలు వినియోగంపై ప్రజలకు అవగాహన ఉండాలన్నారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. వైద్యం అనంతరం స్వగ్రామాలకు తరలించే బాధ్యత ఐటిడిఏ తీసుకుంటుందని ఆయన అన్నారు. ఒలుబెడ్డ గ్రామాల్లో 502 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 126 మందికి ఉచితంగా కళ్ళద్దాలు పంపిణీ చేశామని, 55 మందికి కేట్రాక్ట్ ఆపరేషన్స్ చేస్తామన్నారు. గుమ్మడిగండువ గ్రామంలో 284 మందికి కంటి పరీక్షలు చేశామన్నారు. 72 మందికి కళ్ళ అద్దాలు పంపిణి, 18 కంటి ఆపరేషన్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యూ ఓఎల్ రజిని, ఈవో పి ఆర్ డి, ఎం.అప్పలరాజు, తీగలవలస సర్పంచ్ పాంగి బేస్, సచివాలయం కార్యదర్శి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మండల స్పెషల్ అధికారి సమీక్ష

విశాలాంధ్ర-జీకే వీధి : మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలానికి స్పెషల్ ఆఫీసర్ ఇఆర్ఎన్బిఆర్.. డిఎల్బిఓ, ఎంపీడీవో ఉమామహేశ్వర ఆధ్వర్యంలో మండలంలోని రెవెన్యూ పోలీస్ పంచాయతీరాజ్ శాఖ ఐసిడిఎస్, హౌసింగ్, గ్రామీణ ఉపాధి అభివృద్ధి శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, సెక్రెటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హెల్త్ డిపార్మెంట్ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇ ఆర్ ఎన్ బి ఆర్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో మంచినీటి సౌకర్యం, ప్రజలకు ఇబ్బంది కలక్కుండా తాగునీటి అందించాలన్నారు. మంచినీటిని పరీక్షించాలని, చెత్తా చెదరం లేకుండా పరిశుద్ధ పరిశుభ్రత పాటించాలని హౌసింగ్లో పని దినాలు కల్పించాలని, ప్రతి పని తూచా తప్పకుండా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో కే జ్యోతి బాబు భగవంత రావు, సూరిబాబు, రఘునందన్ రావు, అప్పలరాజు, శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరద సహాయక చర్యల్లో పోలీస్ సిబ్బంది

విశాలాంధ్ర-చింతూరు : మండలంలో వరద సహాయ చర్యల్లో పోలీసులు చురుకుగా పాల్గొంటున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పోలవరం ముంపు మండలాలు అతలాకుతలం అవుతున్నాయి. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. చింతూరు మండలంలోని చుటూరు వద్ద సోకులేరు వాగు పొంగి ప్రవహిస్తుంది దానితో అధికారులందరూ అప్రమత్తం అయ్యారు. వెనువెంటనే పడవని ఏర్పాటు చేసి ముంపులో చిక్కుకున్న గర్భిణీ స్త్రీలను వ్యాధిగ్రస్తులను ముందు జాగ్రత్తగా చింతూరు హాస్పటల్ కి తరలించారు .అలాగే బాలింతలను చింతూరు హాస్పటల్ నుండి వారి వారి స్వగృహాలకు పంపించారు. ఇందులో ముఖ్యంగా వైద్య సిబ్బంది రెవెన్యూ అధికారులతో పాటు పోలీసులు పాల్గొన్నారు. చింతూరు అడిషనల్ ఎస్పీ ఆదేశాల మేరకు వారికి సహాయ చర్యల్లో చింతూరు పోలీసులు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎం.విజయ్ తోటి సిబ్బంది సోకీలేరు వద్ద చంటి పిల్లలని, బాలింతలను గర్భవతులను స్వయంగా పడవ దాటించారు. విజయ్ బాలింతలను, చంటి పిల్లలను దాటించడం చూసి పలువురు అభినందించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్, నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలి : సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-జీకే విధి : భారత కమ్యూనిస్టు రాష్ట్రపార్టీ పిలుపు మేరకు. అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండల కేంద్రంలో పెట్రోల్ డీజిల్ పెరుగుతున్న 14.రకాల నిత్య అవసరాల సరుకుల ధరలు తగ్గించాలని. సిపిఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం తెలియజేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులపై పెట్రోల్ డీజిల్ నిత్యవసరలా సరుకులు ధరల భారం మోపి కార్పొరేట్ శక్తులను కుబేరులను చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకొని రాకుండా కార్పొరేట్ శక్తులకు ప్రజాధనం దోసి పెడుతున్నారన్నారు. మధ్యతరగతి ప్రజలు సామాన్యులు. సంపాదించే సంపాదనలో 62 శాతం వివిధ పన్నుల రూపంలోనే ప్రభుత్వానికి తిరిగి చెల్లించాల్సి న.పరిస్థితి వస్తుందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలునూ. జీఎస్టీ. పరిధిలోకి తీసుకొని రావాలని. పెరిగిన నిత్యవసర సరుకులు ధరలు. తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెట్ల పోతురాజు, వంతల టిష్ బాబు, గొల్లోరి శ్రీరాములు, సోదునో తదితరులు పాల్గొన్నారు.

రూ.7.60 లక్షలతో ఆధునీకరించిన పాఠశాలలో భవనాలను పిఓ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: మండలంలోని వంజంగి హిల్స్ పర్యాటక నిధులు రూ .7.60 లక్షల వ్యయంతో ఆధునికరించిన మూడు ప్రాథమిక పాఠశాల భవనాలను ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి .అభిషేక్ బుధవారం ప్రారంభించారు. వంజంగి పంచాయితీ కొత్తవలస గ్రామంలో రు.2.80 లక్షల వ్యయంతో ఆధునికరించిన గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల భవనం, ఎస్ కొత్తూరులో రు.2.40 లక్షలు, కాడెలి పంచాయితీ వర్తనపల్లి రు.2.40 లక్షల వ్యయంతో ఆధునికరించిన పాఠశాల భవనాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంజంగి హిల్స్ పర్యాటక నిధులతో పాఠశాల భవనాలను ఆధునికరించామని చెప్పారు. గత ఏడాది పర్యాటక సీజన్లో వంజంగి హిల్స్ కు రు. 25 లక్షల ఆదాయం వచ్చిందని చెప్పారు. పర్యాటపరంగా వచ్చిన నిధులతో గ్రామాల్లోని రహదారులు, పాఠశాల భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. దసరా నుండి వంజంగి హిల్సు సందర్శించే పర్యాటకులు పెరుగుతారని చెప్పారు. ఈ సంవత్సరం వంజంగి హిల్స్ కు రు. 35 లక్షలు ఆదాయం వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. వంజంగి హిల్స్ కు వచ్చే పర్యాటకుల నుండి ప్లాస్టిక్ వ్యర్థాలను నిరోధించాలని సూచించారు. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వంజంగి హిల్స్ పై పారా మోటరింగ్ ఫ్లయింగ్ ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రయోగాత్మకంగా ఒక నెల రోజులు పాటు పారా మోటార్ ట్రైల్ రన్ నిర్వహణకు అను మతులిస్తున్నామని చెప్పారు. ఏజెన్సీలో మిగిలిన పర్యాటక ప్రాంతాల గ్రామాలు వంజంగి హిల్స్ పర్యాటక అభివృద్ధిని ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం వంజంగి బోలెంగమ్మ తల్లి ఆదివాసి సంప్రదాయ కేంద్రాన్ని సందర్శించారు.

ఏరియా ఆసుపత్రిలో అపెండిక్స్ శస్త్ర చికిత్స

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఒక వ్యక్తికి అపెండిక్స్ శస్త్ర చికిత్స (24 గంటల కడుపు నొప్పి) నిర్విహించారు. చింతూరు మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన పి.రవికి అపెండిక్స్ (24 గంటల కడుపు నొప్పి) రావడంతో కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలంలోని ఒక ప్రయివేటు ఆసుపత్రి కి తీసుకువెళ్ళారు. అక్కడి వైద్యులు వెంటనే ఆపరేషన్ చేయాలని సూచించారు. చేతిలో డబ్బులు లేకపోవడంతో చేసేదిలేక చింతూరు ఏరియా ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. అక్కడి వైద్యులు వెంటనే ఆపరేషన చేయాలని తెలిపారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, ఎనస్థీషియా డా. ఎంవీ కోటిరెడ్డి నేతృత్వంలో బుధవారం నాడు కూనవరం ఆసుపత్రి సూపరింటెండెంట్,జనరల్ సర్జన్ డా.మహేష్బాబు రవికి ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. చింతూరు ఏరియా ఆసుపత్రిలో అపెండిక్స్ (24 గంటల కడుపు నొప్పి) విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించినట్లు సూపరింటెండెంట్ డా.ఎం.వీ కోటిరెడ్డి తెలిపారు. గతంలో ఇదే ఆసుపత్రిలో సిజేరియన్లు, ఆర్థోఫెడిక్, హిస్టక్టమీ కేసులకు ఆపరేషన్లు చేసామని, అపెండిక్స్ కేసు ఇది రెండవదని ఆయన తెలిపారు. భద్రాచలం ప్రయివేటు ఆసుపత్రిలో జరిగే ఆపరేషన్లు చింతూరు ఏరియా ఆసుపత్రిలో కూడా నిర్విహించడం ఆనందంగా ఉందని ఇందుకు ఇక్కడి స్పెషలిస్టు డాక్టర్ లు వైద్య సిబ్బంది సహకారంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. పేషెంట్ రవి ఆరోగ్యం మంచిగానే ఉన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ కుమారి, ఆపరేషన్ థియేటర్ స్టాఫ్ కుమారి, వినయ్, కనక తదితరులు పాల్గొన్నారు.

9న పార్వతీపురంలో జాబ్ మేలా : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జాబ్ మేళా కార్యక్రమాన్ని ఈనెల 9వ తేదీన నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఏ.శ్యామ్ప్రసాద్ తెలిపారు. ఈ జాబ్ మేళాను ఉదయం 10 గంటల నుండి పార్వతిపురం ఐటిడిఏ గిరిమిత్ర సమావేశం మందిరంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ జాబ్ మేళాకు కేఎల్ గ్రూప్ - అమెజాన్ సంస్థ హాజరవుతుందని చెప్పారు. రెండు వందల ఉద్యోగాలను సంస్థ నియామకం చేయనుందని ఆయన వివరించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన యువతీ, యువకులు అర్హులని ఆయన తెలిపారు. ఇంగ్లీష్ చదవడంలో పరిజ్ఞానం ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థుల వయస్సు 30 సంవత్సరాల లోపు ఉండాలని, వేతనం 16 వేల రూపాయలు నుండి 18 వేల రూపాయల వరకు ఉంటుందని ఆయన చెప్పారు. చెన్నై కేంద్రంగా పనిచేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఉద్యోగంలో భాగంగా సేకరించడం (పికింగ్), ప్యాకింగ్, అన్ లోడింగ్ కార్యక్రమాలను చేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సౌజన్యంతో పార్వతీపురం ఐటిడిఏ నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జాబ్ మేళా వివరాలకు రాము (8978878557), అశోక్ (9494777553)లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

కొండపల్లివలసకు సిసి రోడ్డు వేయాలి

విశాలాంధ్ర-మక్కువ : మండలలో ఉత్తరాంధ్ర ఇలవేల్పు ఆరాధ్య దేవత సంబం పోలమాంబ అమ్మవారి సంబర గ్రామ పంచాయితీకి చెందిన సంబరలో అంతర్భాగంగా ఉన్న కొండపల్లి వలసకు సిమెంట్ రోడ్ వేయాలని గిరిజన సంఘం మండల కార్యదర్శి తాడంగి ప్రభాకర్ అన్నారు. కొండపల్లివలసను పరిశీలించిన ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆదినారాయణ మాట్లాడుతూ సంబరలో అంతర్భాగంగా ఉన్న కొండపల్లివలసలో 40 గిరిజన కుటుంబాలు వున్నాయని, సంబరలో అన్ని వీదులుకు ఎప్పుడో సిసి రోడ్లు వేశారని కానీ గిరిజనులు ఉన్న కొండపల్లివలసకు మాత్రం సిసి రోడ్డు వేయలేదన్నారు. సి.సి. రోడ్లుతో గ్రామాలు అభివృద్ధి అయిపోతున్నాయి అని చెప్పడం తప్ప గిరిజనులు, దళితులు ఉన్న గ్రామాలకు వివక్ష తప్పడం లేదని అన్నారు, సంబర పంచాయితీ ఎస్ టీ, రిజర్వేషన్ కేటగిరీకి చెందిన షెడ్యూల్ పంచాయితీ అయినప్పటి కి గిరిజనులు కే రోడ్లు వేయడం లేదని ఇప్పటికైనా కొండపల్లి వలస కు సిమెంట్ రోడ్ వేయాలి అని లేక పోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఆశ్రమ పాఠశాలను పీవో ఆకస్మిక తనిఖీ

గిరిజన విద్యార్థులకు నాణ్యతలేని భోజనం... డిప్యూటీ వార్డెన్కు మెమో

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ పరిధిలోగల బాలుర ఆశ్రమ పాఠశాలను ఐటిడిఎ పీవో వివి.రమణ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల మొత్తాన్ని పరిశీలించారు. బాలుర ఆశ్రమ పాఠశాలలో పలు లోపాలను గుర్తించారు. తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేసిన పిఓ భోజనం రుచికరంగా ఉండాలని ఆదేశించారు. భోజనశాల శుభ్రంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు వండిన భోజనంలో నాణ్యత లోపించడం, పప్పు, పెరుగు పలుచగా ఉండడం, విద్యార్థులకు సరిపడా భోజనం వండకపోవడం వంటివి గమనించి సీతంపేట డిప్యూటీ వార్డెన్ రామ్మోహన్రావులకు మెమో జారీ చేశారు. అన్ని వసతిగృహాల్లో నాణ్యమైన భోజనాలను విద్యార్థులకు అందించాలని విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చిన్నబాబు, హెచ్ఎం చంద్రరావు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని గుచ్చిమి-చిన్నారాయుడిపేట గ్రామాల మధ్య మంగళవారం అర్ధరాత్రి దాటాక జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకవ్యక్తి మృతి చెందారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం గరుగుబిల్లి మండలం చిలకాం గ్రామానికి చెందిన రేగిడి రాజు (43)అనే వ్యక్తి తన అన్నయ్యను చూడడానికి ద్విచక్రవాహనంపై రామభద్రపురం మండలం ఆరికతోటవెళ్లి తిరుగు ప్రయాణంలో అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో జరిగినరోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు కావడంతో 108వాహనంలో పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ మృతి చెందారు. ఆయన తన ద్విచక్ర వాహనంబండిపై పడి మరణించిఉండడమా లేదా ఏదైనా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి ఉండి ఉండొచ్చని అతనిభార్య రేగిడి కామేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం రాజేష్ తెలిపారు. పార్వతీపురం ఏరియా ఆసుపత్రిలో మృతదేహానికి శవ పంచనామా చేసి పోస్టు మార్టం పూర్తిచేసి బంధువులకు మృతదేహాన్ని అప్పగించడం జరిగిందన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఐటీడీఏ ఉద్యాన నర్సరీని పీవో పరిశీలన

విశాలాంధ్ర - సీతంపేట : తురాయపువలసలోని నర్సరీని ఐటిడిఎ పీవో వి.వి.రమణ బుధవారం పరిశీలించారు. ఎకో టూరిజం ఏర్పాటు నిమిత్తం నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో ఉండే మొక్కలను పరిశీలించారు. ఎకో టూరిజం ఏర్పాటు సాధ్య సాధ్యాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చిన్నబాబు, పీహెచ్ వో ఎస్. వెంకటగణేష్, కే కాంతారావు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి : సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పెంచిన నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించాలని సిపిఐ పార్టీ ఆందోళన. ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పరచాలి. నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి. పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలంటూ డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, కుండంగి లింగరాజు ఆధ్వర్యంలో గుమ్మలక్ష్మిపురం స్టేట్ బ్యాంకు సెంటర్ వద్ద ఆందోళన చేేట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టీ. జీవన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపరిచి అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసి పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమం పిలుపులో భాగంగా గుమ్మలక్ష్మి పురం స్టేట్ బ్యాంకు రోడ్డు వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. 2014 ఉన్న ధరలను నిత్యవసర వస్తువులకు గుర్తింప చేయాలని డిమాండ్ చేశారు. 2014లో గ్యాస్ ధర 450 రూపాయలు ఉంటే ప్రస్తుతం 1200 రూపాయలు పెంచారన్నారు,రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశం అంటుతున్నాయని పెరిగిన ధరల వలన పేద సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని. దీంతోపాటు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమాంతంగా పెంచి ప్రజాజీవనం అస్తవ్యస్తంగా మార్చిందని. అధిక ధరల తగ్గింపు హామీలు కేవలం ఎన్నికల ప్రచారానికే పరిమితమయ్యాయి అన్నారు. మోడీ పరిపాలనలో కేవలం కార్పొరేట్ శక్తులకు లబ్ది చేకూర్చేందుకే నూతన సంస్కరణలను తీసుకువస్తున్నారని అన్నారు, ఒకవైపు కొత్త రేషన్ కార్డులు మంజూరుకు జనాభా లెక్కలతో ముడిపెడుతూ మరోపక్క కార్డుదారులు మరోసారి ఆధారాలు చూసి రేషన్ కార్డులను పునరుద్ధరించుకోవాలనే నిబంధనలు పెడుతూ రేషన్ కార్డులు కుదించే యోచనలో ప్రభుత్వాలు ఉన్నాయని. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలనే, సుప్రీంకోర్టు ఆదేశాలను భే ఖాతరు చేస్తున్నారని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను ఇవ్వాల్సిన ప్రభుత్వాలు కేవలం నాసిరకం బియ్యం పంపిణీతో చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. ఆహార భద్రత చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంస్థ సభ్యులు పూవల ప్రసాదు, పత్తిక మోహన్ రావు, మండంగి సింగన్న, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-సీతంపేట : పార్వతీపురం మన్యం జిల్లాకు సంబంధించి సీతంపేట ఐటిడిఏ తరుపున అల్లిన శ్రీనివాసరావు స్కూల్ అసిస్టెంట్ మ్యాథమెటిక్స్ జి టి డబ్ల్యూ హెచ్ ఎస్ స్కూల్ మల్లీ ఐ ముద్దులు ఫిజికల్ సైన్స్ ఆశ్రమ ఉన్నత పాఠశాల సీతంపేట, జి.గౌరమ్మ జిపిఎస్ పాఠశాల సిరికొండ వారు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కాబడినారు. రేపు పార్వతీపురంలో జిల్లా అవార్డుల ప్రధానోత్సవం లో మన్యం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు స్వీకరించబోతున్నారు వారికి ఐటిడిఏ తరపున ప్రాజెక్ట్ అధికారి వివి రమణ, ఏపీవో చిన్న బాబు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అన్నా దొర, మరియు మన్యం జిల్లా డిడి రుక్మానందరావు, ఉప విద్యాశాఖ అధికారి పాలక నారాయడు, మరియు పిఎంఆర్సి స్టాఫ్ అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలియజేసారు.

సీతానగరం : మండలంలోని నలుగురు ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి పగడాలమ్మ ప్రకటించారని మండల విద్యాశాఖాధికారులుసూరి దేముడు,వెంకటరమణలు తెలిపారు. నేడు గురువారంనాడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లాలో వారిని ఘనంగా సత్కరించడం జరుగుతుందన్నారు.సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి ఎం.శ్రీనివాసరావు, బయ లాజికల్ టీచర్ గంట సోమశేఖరరావు, లచ్చయ్యపేట ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం కొట్టక్కి శంకరరావు, జోగంపేట కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ జొన్నాడ సంధ్యలు ఎంపిక కాగ వారికి ఆయా పాఠశాలల హెచ్ఎం లు,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది, ఎస్ఎంసి కమిటీ చైర్మన్లు , సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

110 సంవత్సరాల వయో వృద్ధుడు మృతి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లాలోని గుమడ గ్రామానికి చెందిన సుమారు 110 వయసు కలిగిన పెరుమాళ్ళ జగన్నాథం బుధవారం తుది శ్వాస విడిచారు. ఈయన ఎందరకో మార్గ దర్శకులు. ఆయన వయసులో ఎదురయ్యే ఎన్నో సమస్యలు పదిమంది కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారం అవుతాయని ఆయన బలంగా నమ్మేవారు. ఆయన చనిపోయే కొన్నిరోజులు ముందు కూడా యువతకు.గ్రామ ప్రజలకు లేనిపోని గొడవలుపడి విలువైన సమయాన్ని వృధా చేయకండి అంటూ ఆయన అనుభవాలు పంచుకునేవారు.ఆయన ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించేవారు ఉమ్మడిగా జీవనం చేస్తే ఎంతటి సమస్య అయినా పరిష్కరించవచ్చని ఆయన నమ్మేవారు.అయితే తనకంటే తన భార్య ముందు కాలం చేయడంతో జగన్నాథం తీవ్ర మనస్థాపానికి గురై మానసిక వేదనతో కాలం చెల్లించారు. ఆయన మరణం గుమ్మడి గ్రామస్తులను పూర్తిగా కలచివేసింది.

పాత పెన్షన్ కోసం కలెక్టరేట్ ఎదుట ఏపీటీఎఫ్ నిరసన

విశాలాంధ్ర-బెలగాం : పాతపెన్షన్ కోసం ఎపిటిఎఫ్ పార్వతీపురం మన్యం జిల్లా శాఖ బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ లు ఓపిఎస్ కు ప్రత్యామ్నాయం కాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాతపెన్షన్ విధానం అమలు చేయకుండా పిల్లి మొగ్గలు వేయడం సరికాదని, కాంట్రిబ్యూషన్ లేని పెన్షన్ స్కీం అమలు చేయాలని, వన్ నేషన్ వన్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు వి. ధనుంజయనాయుడు, ప్రధాన కార్యదర్సులు పి. కూర్మినాయుడు, ధనుంజయరావు, ఉపాధ్యక్షులు డి. జగదీశ్వరరావు, ఆఫీస్ ఇంచార్జ్ బి. రవికుమార్, కార్యదర్శి వెంకటరమణ, భవాని తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర వైద్య ఖర్చులకు ఐటిడిఎ ఆర్థిక సాయం

విశాలాంధ్ర- సీతంపేట : ఐటీడీఏ పరిధిలోకొత్తూరు మండలం, అడ్డంగి పంచాయతీ, బొందూరు గ్రామానికి చెందిన సవర నిఖిల్ అనే బాలుడికి వైద్య ఖర్చుల నిమిత్తం ఐటిడిఎ పీవో వి.వి.రమణ 13,000/-ల ఆర్థికసాయాన్ని బుధవారం బాలుడి తల్లిదండ్రులకు అందజేశారు. ఆ బాలుడు కాళ్ల వంకర వ్యాధితో బాధపడుతున్నాడు. వ్యాధి చికిత్స నిమిత్తం 13,000/- ఆర్థికసాయాన్ని పీవో వి.వి రమణ అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సెక్షన్ అసిస్టెంట్ మనోజ్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో రక్తహీనత నియంత్రణకు అన్నివర్గాలు ముందుకు రావాలి : కలెక్టర్ పిలుపు

విశాలాంధ్ర-వీరఘట్టం : రక్తహీనతను నియంత్రించేందుకు అన్ని వర్గాలు ముందుకు రావాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ పిలుపునిచ్చారు. రక్త హీనత పరిస్థితిని ఎదుర్కొనేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని చెప్పారు. వీరఘట్టం మండలంలో బుధవారం శ్యామ్‌ప్రసాద్ పర్యటించి హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన మన బడి-మన తోట కార్యక్రమం, సంపూర్ణ పోషణ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మన బడి-మన తోట కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో కలిసి విత్తనాలు నాటే కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయం నేర్చుకునేలా పిల్లలను ప్రోత్సహించారు. జిల్లాలో అన్ని పాఠశాలల ఆవరణలో కిచెన్ గార్డెన్‌ను పెంపొందించేందుకు ముఖ్యంగా తోటల ద్వారా పొందే పౌష్టికాహార విలువలు పిల్లలకు తెలిసే విధంగా మన బడి మన తోట కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. తోటలో కూరగాయలు, ఆకు కూరలు పండించడానికి మాత్రమే కాకుండా పండ్ల మొక్కలకు కూడా వేయాలని ఆయన సూచించారు.

జిల్లా గ్రామ పంచాయతీ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు సంపూర్ణ పోషణ అభియాన్ కార్యక్రమాన్ని ఆశావహ జిల్లా కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై అన్ని స్టాల్స్‌ను పరిశీలించారు. స్టాల్స్‌లో పోషక విలువలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. రక్తహీనతను తగ్గించడంలో సహాయపడే పోషక విలువల ఆధారిత కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలను వివిధ విభాగాలు ప్రదర్శించాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రక్తహీనత నియంత్రణ లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు. ఈ పరిస్థితిలో ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. రక్తహీనత ఉన్న సిబ్బందిని గుర్తించి, సమస్యను పరిష్కరించడానికి శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. గర్భిణుల నమోదులో జాప్యం చేయరాదని, తద్వారా సమస్యను సులభంగా పరిష్కరించవచ్చని తెలిపారు. గ్రామాల్లో సీహెచ్‌డబ్ల్యూలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ వర్కర్లు గర్భిణీలను గుర్తించడంతో పాటు సంపూర్ణ పోషణ కింద పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి బాగుండాలంటే పౌష్టికాహారం తీసుకునేలా కుటుంబ సభ్యుల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి కుటుంబంలో పోషక ఆహారం విలువలను పెంపొందించాలని, కిచెన్ గార్డెన్ ఉండేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు. "ఆరోగ్యకరమైన, సంపన్నమైన మరియు సాధికారత కలిగిన సంఘం కోసం ప్రతిజ్ఞ - ఆకాంక్ష నుండి స్ఫూర్తిదాయకం వరకు" అంటూ ఏర్పాటు చేసిన బోర్డుపై జిల్లా కలెక్టరు సంతకం చేశారు.

వర్మి కంపోస్ట్ యూనిట్ పరిశీలన : జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ వీరఘట్టంలోని వర్మీ కంపోస్ట్ యూనిట్ (సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్)ని పరిశీలించారు. సిబ్బంది కృషిని అభినందించి మోడల్ యూనిట్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. జిల్లాలో 138 యూనిట్లు ఉన్నాయని, అక్టోబరు 2 నాటికి వాటన్నింటిని కార్యాచరణలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.

మహిళా మార్ట్‌ని సందర్శన : వీరఘట్టం మండల సమాఖ్య స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా మార్ట్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ విక్రయిస్తున్న వస్తువులను పరిశీలించి సభ్యులతో ముఖా ముఖి మాట్లాడారు. విక్రయాలు, ఇతర మౌలిక వసతులపై ఆరా తీశారు. రోజురోజుకు మరింత అనుభవాన్ని పొందాలని తద్వారా అమ్మకాలను మెరుగుపరచాలని ఆయన వారికి సూచించారు. అకౌంటింగ్ వ్యవస్థ పక్కాగా ఉండాలని అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారిణి గార పగడాలమ్మ, ఇంచార్జి జిల్లా గ్రామపంచాయతీ అధికారి కె రామచంద్రరావు, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం వినోద్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారిణి ఎంఎన్ రాణి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రకృతి వ్యవసాయం విస్తీర్ణం పెరగాలి

విశాలాంధ్ర-బెలగాం : ప్రకృతి వ్యవసాయం పెద్ద ఎత్తున చేపట్టుటకు ఉన్న అన్ని వనరులు ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాలు, సిబ్బంది సేవలను వినియోగించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం అంటే భూమాతను కాపాడుకోవడమేనని అన్నారు. పాఠశాలల్లో పండ్ల రకాల మొక్కలు సైతం వేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ఎక్కువ చేయడం వలన రసాయన ఎరువులు వాడకం తగ్గుదల కనిపించాలని, ప్రకృతి వ్యవసాయం విస్తీర్ణం విస్తృతంగా పెరగాలని, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు సత్కరించాలని, వారి అనుభవాలు తెలియజేయాలని 4పేర్కొన్నారు. ఇ కామర్స్ విధానంలోకి వెళ్లడం వల్ల తగు ధర వస్తుందని చెప్పారు. మార్కెటింగ్ పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో పండిన పంటకు త్వరగా పురుగు పట్టకుండా, పంటలు పాడుకాకుండా తగిన విధానాలు పాటించాలని, వాటికి పరిశీలన చేయాలని అన్నారు. విడివికెల ద్వారా కొనుగోలు చేసి అచ్చట నుండి పెద్ద మొత్తంలో మార్కెట్ కు తరలించాలని సూచించారు. విశాఖపట్నం, బెంగుళూరు వంటి ప్రాంతాలకు తరలించి మంచి ధర పొందవచ్చని అన్నారు. ప్రకృతి వ్యవసాయం డిపిఎం షణ్ముఖరాజు జిల్లాలో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయం వివరాలు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ప్రతినిధి డి. పారినాయుడు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 58 పాఠశాలల్లో ప్రకృతి వ్యవసాయం చేపట్టామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జట్టు ఆశ్రమం నిర్వాహకులు పద్మ, వ్యవసాయ అధికారులు, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలతో గ్రామాల్లో ప్రజలకు వరం

విశాలాంధ్ర-కొమరాడ : మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు ఉచిత వైద్య శిబిరాల వల్ల పేద ప్రజలకు వరంలో కలిసి వస్తాయని కోటిపాము సర్పంచ్ సుంకరి సుగుణ అన్నారు. బుధవారం కోటిపాము గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి విజయనగరం నుంచి మిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న వివిధ రకాల వైద్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పలువురు ప్రజలకు ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. అనంతరం ప్రజలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులు వైద్య నిపుణులతో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకుంటే ఉపయుక్తమని అన్నారు. ప్రభుత్వం ఆస్పత్రులను బలోపేతం చేసి అనేక సౌకర్యాలు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తుంది అన్నారు. అయినప్పటికీ కొంతమంది ఆసుపత్రికి వెళ్లకుండా ఇంటి వద్ద వైద్యం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సమస్యలకు నిపుణులను సంప్రదించాలని సూచించారు. గతంలో శారీరక శ్రమ ఎక్కువగా ఉండేదని ఆ కారణంగా ఆరోగ్యం కూడా చక్కగా ఉండేదని అన్నారు. ప్రస్తుత రోజుల్లో శారీరక శ్రమ తగ్గడంతో అనేక అనారోగ్యం సమస్యలుఎదురవుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు సిబ్బంది కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటించిన పరిహారం చెల్లింపులో జాప్యమెందుకు?

- పాలకులు ప్రకటించినా అధికారుల నిర్లక్ష్యం ఏంటి?
- అల్లూరి కలెక్టర్ సమక్షంలో పరిహారం ప్రకటించి ఇవ్వకపోవడం బాధిత కుటుంబాలను మోసం చేయడమే
- గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ధనుంజయ్

విశాలాంధ్ర-చింతపల్లి : అనకాపల్లి జిల్లా కోటవురట్ల కైలాసపట్నం మిషనరీ హాస్టల్లో ఆహారం వికటించి ఆసుపత్రి పాలైన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం తక్షణమే చెల్లించాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ అన్నారు. బుధవారం చింతపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద గిరిజన సంఘం మండల కార్యదర్శి సాగిన చిరంజీవితో కలిసి ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అంజలి శనివారం, కిటుముల, అన్నవరం, పెద్దబరడ పంచాయితీల్లో నిమ్మలపాలెం, తాటి బంధ, చెక్క రాయి బంధ, పొలం బంధ, జంగం చెట్టు, మర్రిపాలెం, సిరిపురం,గ్రామాల నుండి కోటవురట్ల కైలాసపట్నం లోని ఒక క్రిస్టియన్ మిషనరీ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు గత నెల 18వ తారీఖున తిన్న ఆహారం వికటించి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన విషయం తెలిసిందేనని అదే క్రమంలో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించడానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇస్తూ మృతి చెందిన వారికే కాకుండా చికిత్స పొందుతున్న విద్యార్థులందరికీ 50 వేల రూపాయలు చొప్పున పరిహారం ఇస్తామని తక్షణ సహాయం కింద ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు 5000 రూపాయలు అందజేస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయకపోవడం గిరిజన బాధితులను మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కొంతమందికి మాత్రమే ప్రకటించిన పరిహారాలు ఇచ్చి మిగతా వారికి ఇవ్వకుండా చేతులు దులుపుకోవడం భావ్యం కాదన్నారు. హామీ ఇచ్చిన పరిహారాన్ని అందజేయడంలో జిల్లా కలెక్టర్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. తక్షణమే బాధిత విద్యార్థుల కుటుంబానికి పరిహారాలు అందించి ఆదుకోవాలన్నారు. చింతపల్లి మండలమే కాకుండా కొయ్యూరు, జిమాడుగుల మండలాల విద్యార్థులు కూడా ఉన్నారని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయటానికి అల్లూరి జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టరేట్లో గిరిజన సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలతో కలిసి నిరసన చేపడతామని హెచ్చరించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బాధిత విద్యార్థుల తల్లితండ్రులు పాంగి రాంబాబు, సేందేరి రాంబాబు, పాంగీ అప్పారావు, తాంబేలి అప్పారావు, సేందేరి నాగరాజు,సేందేరి దేవి, తాంబేలి మార్త, తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఇల్లు లేని గిరిజనులకు ఇళ్ల స్థలాలు మంజూరు చెయ్యాలి

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : గుమ్మలక్ష్మీపురం మండలం ఎల్విన్ పేట పంచాయతీ పరిధిలో గల ఇల్లు లేని గిరిజనులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని శాసనసభ సభ్యురాలు కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరికి సిపిఐ ఇల్లు స్థలాల భూ పోరాట సాధన సమితి జిల్లా కన్వీనర్ మన్మధరావు, ప్రసాద్, ఆనంద్, లింగరాజ్, మోహనరావు, సూరయ్య తదితరులు వినతి పత్రం అందించడం జరిగింది. ఇల్లు లేని గిరిజనులు ఒక్కొక్క ఇంట్లో రెండు కుటుంబాలు నివసిస్తున్నారు. అటవీ ఉత్పత్తులను దాచుకోలేకపోవడం ఇలాంటి తీవ్రమైన సమస్యలతో బాధపడుతు, రెసిడెన్షియల్ స్కూల్ ఎదురుగా ప్రభుత్వ భూముల్లో ఇళ్ల స్థలాలు కోసం అభ్యర్థిస్తున్నాము. కురుపాం మండలంలో ఇల్లు లేని గిరిజనులు అందరికీ స్వయంగా మండల తాసిల్దారు వారు స్థలము చూపెడితే ఆ స్థలాలలో గిరిజనులు గుడిసెలు వేసుకుంటే వైసిపి గూండాలు బలవంతంగా కూలదోసేశారు. కురుపం నియోజకవర్గం 5 మండలాల్లో ఇల్లు స్థలాలు లేని ప్రజానికము ఉన్నారు. ఈ విషయాలన్నీ పరిశీలించి ఇల్లు లేని వారందరికీ ఇల్లు స్థలాలు ఇప్పించి ఆదుకోవాలని కోరారు.

అల్పపీడనం కారణంగా మన్య ప్రాంతంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

చింతపల్లి, జి కే వీధి ఎంపీపీలు అనూష దేవి, కుమారి

విశాలాంధ్ర-చింతపల్లి : అల్పపీడన ప్రభావంతో మన్య ప్రాంతంలో కలిగిన నష్టాన్ని అంచనా వేసి దాని కారణంగా ప్రబలే వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని చింతపల్లి, జీకే వీధి ఎంపీపీలు కోరాబు అనూష దేవి, బోయిన కుమారిలు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ అల్పపీడన ప్రభావంతో గడచిన పది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగానే గాక ముఖ్యంగా మన్యంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వలన అనేకచోట్ల రహదారులు కోతకు గురి కావడం, వర్షపు నీటితో వాగులు, వంకలు పొంగి పొర్లి ప్రజా జీవనానికి ఇబ్బందికరంగా తయారవ్వడమే గాక ఊటగెడ్డలు కలుషితమై త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తడమేగాక, కలుషిత నీటి వలన వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున వైద్యశాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆసుపత్రులలో వైద్యులు, వైద్య సిబ్బంది, ప్రతినిత్యం అందుబాటులో ఉండాలన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు సిహెచ్‌డబ్ల్యులు, ఆశాలు, అంగన్వాడీలు గ్రామాలలో పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎడతెరిపి లేని వర్షాలు నేపథ్యంలో మారుమూల ప్రాంతాలకు చెందిన గర్భిణీలను సమీపంలోని ఆసుపత్రులకు లేదా చింతపల్లిలో ఉన్న గర్భిణీల వసతి గృహానికి తీసుకురావాలన్నారు.

గ్రామాలలో వ్యాధులు సోకిన వారిని వెంటనే గుర్తించి సిహెచ్ డబ్ల్యులు, ఆశాలు, ఏఎన్ఎం లు ప్రాథమిక చికిత్స అందించడంతోపాటు వైద్యులకు సమాచారం అందించి ఆ గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచించారు.

పెద్దూరు సచివాలయంలో ఎరువులు పంపిణీ

విశాలాంధ్ర-సీతంపేట : మండలం పెద్దురు పంచాయతీలో గల సచివాలయంలో ఎరువులు, డిఎపి నీ కూటమి నాయకులు, సర్పంచ్ రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఐటీడీపి కోఆర్డినేటర్ ఇమరక. పవన్, పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం సప్లై చేస్తున్న నాణ్యమైన ఎరువులు అన్ని గ్రామ పంచాయతీలకు అనుబంధంగా ఉన్న సచివాలయాలలో అందుబాటులో ఎరువులు స్టాక్ ఉంచడం జరుగుతుందని అవసరమైన రైతులు కొనుగోలు చేసుకుని వాడాలని తెలిపారు ఈ ఎరువులు వాడకం వల్ల అధిక దిగుబడులు వస్తాయి అన్నారు. వ్యవసాయంలో ఏవైనా సమస్యలు ఉంటే వ్యవసాయ అధికారిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హిమరక. ఆదిలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు హిమరక. ప్రసాద్, సచివాలయం సిబ్బంది, పాల్గొనడం జరిగిందన్నారు.

కుప్పకూలిన మరుగుదొడ్డి... తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-చింతపల్లి : అల్పపీడన ప్రభావంతో మన్యంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా స్థానిక పాత్రికేయుడు కుడిపూడి వెంకటరమణ కు చెందిన మరుగుదొడ్డి కుప్పకూలింది. మరుగుదొడ్డి కుప్పకూలిన సమయంలో వెంకటరమణ కుటుంబ సభ్యులు ప్రయాణంలో ఉండడంతో ప్రమాదం తప్పింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా మట్టి కోతకు గురి కావడమే మరుగుదొడ్డి కూలిపోవడానికి కారణంగా కనిపిస్తుంది. మంగళవారం చింతపల్లి వచ్చిన వెంకటరమణ కుటుంబ సభ్యులు కుప్పకూలిన మరుగుదొడ్డి ని చూసి ఖిన్నులయ్యారు. తుఫాను విపత్తు వలన కూలిన మరుగుదొడ్డి కి సంబంధించి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

ప్రభుత్వ వైద్య సౌకర్యాలను మరింత మెరుగుపరచాలి

- సరైన సౌకర్యాలు లేక జ్వరాలతో మృత్యువాత పడుతున్న ప్రజలు
- మరణాలపై సమగ్ర దర్యాప్తు జరపాలి
- డిఎం&హెచ్ఓ కార్యాలయం వద్ద సీపీఎం ధర్నా

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లాలో అన్ని పట్టణ, మండల గ్రామాల్లో జ్వరాలతో మరణాలు సంభవిస్తున్నాయని, ప్రభుత్వ వైద్య సౌకర్యాన్ని మెరుగుపరచాలని, పట్టణ వార్డులు, గ్రామ గ్రామాన వెంటనే వైద్య శిబిరాలు నిర్వహించాలని, జ్వరాలతో మరణాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరుతూ పార్వతీపురం మన్యం జిల్లా డిఎం&హెచ్ఓ కార్యాలయం వద్ద బుధవారం సిపిఎం నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ డిఎం&హెచ్ఓ టి.జగన్మోహన్ రావుకు, ఇతర అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ జిల్లాలో జ్వరాల తీవ్రతకు వైద్య సౌకర్యాలు సరిగ్గా లేక వ్యాధులు పెరిగి మరణాలు సంభవిస్తున్నాయని, వైద్యం అందకుండా చనిపోయిన మరణాలు ప్రభుత్వ మరణాలేని, మరణాలపై దర్యాప్తు జరిపి బాధితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నష్టపరిహారం అందించాలని, జిల్లాలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సౌకర్యాలు మెరుగు పరచుటకు చర్యలు వెంటనే చేపట్టాలని కోరుతున్నామన్నారు.

నిర్మాణం పెండింగ్ లో ఉన్న జిల్లా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, వైద్య కళాశాల, సిహెచ్సి, పిహెచ్సి భవనాల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని, హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఎం పార్టీ పార్వతీపురం పట్టణం, మండలం, సీతానగరం, బలిజిపేట, కొమరాడ, గరుగుబిల్లి మండలాల నాయకులు గొర్లి వెంకటరమణ, పాకల సన్యాసిరావు, బి. సూరిబాబు, రెడ్డి శ్రీదేవి, బంటు దాసు, పి. రాము, వి. ఇందిరా, వై. మన్మధరావు, కొల్లి సాంబమూర్తి, బి.వి రమణ, రెడ్డి లక్ష్మ నాయుడు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటదుర్గమ్మ హుండీలు లెక్కింపు

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ ఇలవేల్పు శ్రీ కోటదుర్గమ్మ తల్లి వారి హుండీలు బుధవారం లెక్కింపు నిర్వహించారు 31 రోజులకు గాను నాలుగు లక్షల 39వేల 523 రూపాయలు హుండీల ద్వారా ఆదాయం సమకూరిందని ఆలయ ఈవో మురళీకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీ ప్రసాద్ శర్మ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

కుమ్మరగుంట గ్రామంలో గర్భిణీలకు సీమంతాలు

విశాలాంధ్ర-కొమరాడ : గర్భిణీలందరూ జాగ్రత్తగా పాటించాలంటూ బుధవారం కంభవలస సచివాలయం పరిధిలో కుమ్మరకుంట పంచాయతీ కుమ్మరకుంట అంగన్వాడి కేంద్ర పరిధిలో గర్భిణీలకు సీమంతాలు చేశారు. కొమరాడ అంగన్వాడి ప్రాజెక్టు ఆఫీసర్ సుగుణ కుమారి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు గర్భిణీలకు పోషణ ఆహారం అందించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ జి.లక్ష్మణరావు నంగిరెడ్డి మధుసూదన్ రావు మాట్లాడుతూ పిల్లల్లో రక్తహీనత లేకుండా ఎప్పటికప్పుడు నిర్ధరణ చేసుకోవాలంటూ పిల్లలకు ఎత్తి బరువులు చూసుకుంటూ పిల్లల్లో ఏమాత్రం రక్తహీనత లోపిస్తే వెంటనే తగు చర్యలు చేపట్టాలని గర్భిణీలు కుఎప్పుడుకప్పుడు తనిఖీలు చేపట్టాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలోసూపర్ వైజర్స్ శారద అరుణకుమారి, సెక్రటరీ పి.నాగరాజు హెచ్ఎం ఉష వైద్య ఆరోగ్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

కామన్నదొరవలసలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

విశాలాంధ్ర-సీతానగరం : బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ తెర్లి హేమాక్షి ఆద్వర్యంలో కామందొరవలసలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు, వాటికి సంబంధించి ఆయుష్ క్వాత్ చూర్ణం, వెట్టుమారన్, ధాన్య పంచకం, సందిగత వాత వ్యాధులకు తైలాలు, కాషాయ చూర్ణంలు అందచేశారు .మూలవ్యాధి, చర్మరోగాలకు, ఆస్తమా, శ్వాస సంబంధిత వ్యాధులకు ఉచిత గా మందులు పంపిణీ చేయటం జరిగింది. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశ వర్కర్, ఆయుష్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కోటసీతారాంపురం గాదెల వలసలో వైద్య సేవలు : మండలంలోని పెదఅంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రాధాకాంత్, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో కోటసీతారాంపురం గ్రామంలోమూడు గ్రామాలకు చెందిన గర్భిణీలకు, రోగులకు తనిఖీలను నిర్వహించారు. గాదెలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు తనిఖీలు చేపట్టి సూచనలు చేశారు. అందరూ అప్రమత్తంగా ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వేడి పదార్థాలను వేడి నీటిని స్వీకరించాలన్నారు. వైరల్ ఫీవర్లు ఎక్కువగా ఉన్నాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇదిలా ఉండగా సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఉషారాణి పావనిలు రోగులకు తనిఖీలు చేస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. గ్రామాల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైరల్ ఫీవర్ల సర్వేలు కూడా చేస్తున్నారని తెలిపారు.

టీడీపి మండల ప్రధాన కార్యదర్శికి ప్రశంసాపత్రం

విశాలాంధ్ర -ఎటపాక : మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అప్పలస్వామి (శ్రీనివాస్) కి తెలుగుదేశం పార్టీ గుర్తిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ పంపించిన ప్రశంసా పత్రాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాలు శిరీషదేవి చేతుల మీదుగా అందుకున్నారు. మన టిడిపి యాప్ ద్వారా గత వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృత స్థాయిలో ఇంటికి తీసుకెళ్తూ 2024 కూటమి ప్రభుత్వం అధికార దిశగా పనిచేస్తూ నియోజకవర్గంలో సోషల్ మీడియా ఛాంపియన్గా టాప్ త్రీ స్థానంలో నిలిచినందుకు అందజేసారు.

స్కాబిస్ సోకిన విద్యార్థులకు మందులు పంపిణీ

108 మందికి స్కాబిస్ గుర్తింపు

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో స్కాబిస్ సోకిన విద్యార్థులకు ప్రత్యేకంగా వైద్యసేవలు అందిస్తున్నామని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ స్పష్టం చేసారు. బుధవారం స్థానిక తలారిసింగి గిరిజన సంక్షేమ ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు చర్మ వ్యాదుల వైద్య నిపుణులతో వైద్య పరీక్షలు నిర్వహించారు. 528 మంది విద్యార్థులకు చర్మవ్యాదుల పరీక్షలు నిర్వహించి 108 మందికి స్కాబిస్ ఉన్నట్లుగా వైద్య నిపుణులు గుర్తించారు. అనంతరం విద్యార్థులతో ఐటిడి ఏ పి ఓ చేతుల మీదగా విద్యార్థులతో ఐవర్మెట్టిన్ మాత్రలు మింగించి పెరిమిత్రిన్ ప్లస్ సబ్బులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గత మార్చి, ఏప్రిల్ నెలల్లో హుకుంపేట, పాడేరు మండలాల్లోని విద్యార్థులకు చర్మవ్యాదుల నిపుణులతో పరీక్షలు నిర్వహించగా పెరిమిత్రిన్ సబ్బులు వినియోగం, ఐవర్మెట్టిన్ మాత్రలు వినియోగం 96 శాతం మందికి స్కాబిస్ తగ్గిందని చెప్పారు. మందులు మంచి ఫలితాలు ఇచ్చాయని చెప్పారు. ఈ సక్సెస్ను ఐసి ఎం ఆర్కు పంపించగా వారు ఆమోదించారని స్పష్టం చేసారు. దాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఏజెన్సీలోని 117 ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు స్కాబిస్ పరీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏఎస్పీ పర్యటన

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు.ఈ పర్యటనలో భాగంగా చింతూరు శబరి నదిని, చింతూరు మండలంలోని రహదారిపై చేరిన సోకిలేరు వాగు వరదను పరిశీలించారు.వీఆర్ పురం మండలంలోని అన్నవరం వాగు, చింతరేవుపల్లి దగ్గరలోని కన్నాయి గూడెం, ఇప్పూరు వాగులను సందర్శించి వరద పరిస్థితిని పరిశీలించారు. వరద ప్రాంతాల్లో పోలీస్ తీసుకోవాల్సిన చర్యలపై సీఐలకు, ఎస్సైలకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాగుల వరద నీటిలో ప్రజలేవ్వరు దాటకుండా భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసుల సహకారం పూర్తి స్థాయిలో అందిస్తామని తెలిపారు. వరదల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తక్షణమే స్పందించి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రమాదభరితంగా ప్రవహిస్తున్న వాగులను ప్రజలు దాటవద్దని సూచించారు. ఈ పర్యటనలో చింతూరు సీఐ దుర్గాప్రసాద్, ఎటపాక సీఐ కన్నమ రాజు, చింతూరు ఎస్సై శ్రీనివాస్ రావు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వినాయక చవితి ఉత్సవాల పందిరి ముహూర్తపు రాట కార్యక్రమం

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరులో బుధవారం స్థానిక వర్తక సంఘం కార్యాలయం వద్ద, దుర్గావీధి కమ్యూనిటీ హాలు వద్ద వినాయక చవితి ఉత్సవాల పందిరి ముహుర్తపు రాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు దంపతులచే పందిరాటకు పూజా కార్యక్రమం నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పి.దుర్గో, ఎంపిటిసి పి.సాంబమూర్తి, బిజెపి మండల ఉపాధ్యక్షుడు కారే అప్పలరాజు, డిసిసి కార్యదర్శి కారే శ్రీనివాస్, వర్తక సంఘం సభ్యులు అప్పారావు, దారబాబు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి మౌలిక సదుపాయాలు

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం మండల అధ్యక్షురాలు సార్ల లలితకుమారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ అర్హతగల గిరిజనలకు అవగాహన కల్పించడం ద్వారా, వ్యక్తిగత హక్కులు, వారి నివాసాలతో పాటు ప్రథమిక సౌకర్యాలతో పివిటీజీ కుటుంబాలను సంతృప్తి పరచడానికి ఆయుష్మాన్ కార్డ్, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కిసాన్ క్రడిట్ కార్డ్ మొదలైన ఇతర పథకాల కోసం ఆధార్ కార్డ్, కమ్యూనిటీ సర్టిఫికేట్ మరియు జన్ ధన్ ఖాతాలు అందించబడతాయని, గిరిజన గ్రామాలకు రహదారులు మరియు డిజిటల్ కనెక్టివిటీ లేకపోవడం వల్ల చేరుకోలేని ప్రతి పివిటీజీ కుటుంబాన్ని కవర్ చేస్తుంది మరియు వారి ఇంటి వద్ద సౌకర్యాలను అందిస్తుందని, హాట్ బజార్, సిఎస్సి, గ్రామ పంచాయతీ, అంగన్వాడీ, మల్టీపర్పస్ సెంటర్, వందన్ వికాస్ కేంద్రలు, కృషి విజ్ఞాన కేంద్రలలో పిఎం జన్మన్ గ్రామ సభలను నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.వీరకిశోర్ తెలిపారు. మండలములోని అన్నీ గ్రామాలలో ఎక్కడ కూడా త్రగునీటి సమస్య లేకుండా ప్రతి గ్రామములో చేతిపంపులు, నీటి ట్యాంక్ లను క్లోరినేషన్, బోర్లు రిపేర్ చేయటం జరిగిందని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నారాయణ తెలిపారు. మండలములో మలేరియా మరియు టైఫాయిడ్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నట్లు రోగులకు అన్నివిధాల ఇక్కడ ఆరోగ్య కేంద్రలలో అన్నివేళల వైద్యం అందిస్తున్నామని వైద్యులందరు అందుబాటులో ఉంటునట్లు వైద్యాధికారి హరి కృష్ణ మరియు సుబ్రమణ్యం తెలిపారు. పీఎం జన్మంమ్ పథకములో భాగంగా మండలమునకు 680 గృహాలు మంజూరు అయినట్లు ఈ పథకమును సద్వినియోగం చేసుకోవాలని గృహనిర్మాణ ఏఈ జి.శ్రీనివాస్ తెలిపారు. మండలములో 48 హవర్, 24 సోలార్ ట్యాంక్ లను ప్రతి 15 రోజులకొకసారి ట్యాంక్ శుభ్రం చేసుకోవాలని, వర్షా కాలములో వచ్చే అంటువ్యాధులు ప్రభలకుండా అరికట్టాలని ఈఓ (పిఆర్&ఆర్‌డి) పి.విజయ్ కుమార్ తెలిపారు. కాకూరు, ఎలివాడ గ్రామాల రహదారి వర్షాల కారణముగా పూర్తిగా పాడైపోయిందని దానిని సత్వరమే బాగుచేయాలని మండల కో-ఆప్షన్ మెంబర్ గురుకు ధర్మరాజు తెలిపారు. ఈసమావేంలో మండల అధ్యక్షురాలు సార్ల లలితకుమారి, మండల కో-ఆప్షన్ మెంబర్ గురుకు ధర్మరాజు, మండలములోని అందరూ యం.పి.టి.సి సభ్యులు అందరూ సర్పంచ్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.వీరకిశోర్, తహశీల్దార్ కె.సుబ్బారావు పరిపాలనాధికారి జయంతి, ఏబిపి మనస్విని అందరు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎపిటిఎఫ్ 80 వసంతాల ఓక్ జూబ్లీ ఉత్సవాలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా స్థాయి ఎపిటిఎఫ్ 20వ విద్యా వైజ్ఞానిక మహాసభలు మరియు ఎపిటిఎఫ్ 80 వసంతాల ఓక్ జూబ్లీ ఉత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా శాఖ అధ్యక్షులు వి. ధనంజయనాయుడు, ప్రధాన కార్యదర్శి పి. కూర్మి నాయుడు అన్నారు. ఈమేరకు వారు మాట్లాడుతూ స్థానిక చర్చివీధిలో గల వేదాంత జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటిఎఫ్) 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా స్థాయి ఎపిటిఎఫ్ 20వ విద్యా-వైజ్ఞానిక మహాసభలను తే8.9.2024దీ ఆదివారం ఉదయం 9.30 గంటల నుండి నిర్వహించుటకు ఎపిటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్ణయించడం జరిగిందని, ఈ మహాసభలకు అతిథులుగా ఐఫియా చీఫ్ పాట్రన్ కె. సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు వై. సత్యం, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎ. సదాశివరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. చిరంజీవి, ఉపాధ్యక్షులు డి.ఈశ్వరరావు, కార్యదర్శి పి. ధనంజయరావు, చుట్టుప్రక్క జిల్లాల బాధ్యులు, అన్ని మండలాల బాధ్యులు, కార్యకర్తలందరూ హాజరవు తారన్నారు. ఈ మహాసభలలో సమాజ, విద్యార్థి, ఉపాధ్యాయ సంబంధిత ప్రస్తుత సమస్యలను చర్చించి వాటిపై తీర్మానాలు చేసి రాష్ట్ర సంఘానికి పంపించడం జరుగుతుందని, రాష్ట్ర మహాసభల్లో చేసిన తీర్మానాలు ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 80 వసంతాలు పూర్తి చేసుకున్న విశ్రాంత ఉపాధ్యాయు లకు చిరు సత్కార కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, విద్యా అభిమానులు, విద్యార్థులు ప్రజలు అందరూ తప్పనిసరిగా హాజరై జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. పార్వతీపురం మన్యం జిల్లాలో పూర్వం పనిచేసి 80 వసంతాలు పూర్తి చేసుకున్న ఫెడరేషన్ మీద అభిమానం ఉన్న విశ్రాంత ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అందరూ కూడా దీనినే ఆహ్వానంగా భావించి తప్పనిసరిగా హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

డిఇఐసి ద్వారా పిల్లలకు ఆరోగ్యవంతమైన భవిష్యత్తు

విశాలాంధ్ర-బెలగాం : జిల్లా బాలల సత్వర చికిత్సా కేంద్రాన్ని (డిఇఐసి) డిప్యూటీ డిఎం& హెచ్ఓ టి.జగన్మోహనరావు మరియు ఆర్బిఎస్ కె జిల్లా సమన్వయ అధికారి పిఎల్. రఘుకుమార్ బుధవారం సందర్శించారు. ప్రతీ నెలా డిఇఐసి కేంద్రంలో పలు ఆరోగ్య సమస్యలైన పుట్టుక, ఎదుగుదల లోపాలు, వ్యాధులు, వైకల్యంతో నమోదు అవుతున్న పిల్లల వివరాలు అందజేస్తున్న వైద్య సేవలు, ఏ మేరకు ఆరోగ్య సమస్యల పరిష్కారం జరిగింది, వాటి పర్యవేక్షణ తదితర వివరాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయా లోపాలు, వైకల్యాల సవరణకు అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, సామాగ్రిని వినియోగిస్తున్న తీరుపై సిబ్బందిని అడిగారు. ఈ సందర్భంగా డా. జగన్మోహన్ రావు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పసికందు మొదలుకొని 18 ఏళ్ల బాలలకు కేంద్రంలో వైద్య సేవలు అందజేస్తున్నారని, శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి డిఇఐసి సెంటర్ ద్వారా ఉన్నత ఆసుపత్రుల్లో ఉచితంగా ఆపరేషన్లు చేయించి వారి లోపాన్ని సవరించడం జరుగుతుందన్నారు. పుట్టుక లోపాలైన న్యూరల్ ట్యూబ్, జన్యు లోపాలు, వంకర పాదాలు, గ్రహణం మొర్రి పెదవి చీలిక, బుద్ధి మాంద్యం, వినికిడి, దృష్టి సమస్యలు, చర్మ వ్యాదులు, దంత సమస్యలు, విటమిన్ లోపాలు, మాటలు నేర్చుకోవడంలో ఆలస్యమైన వారికి స్పీచ్ థెరపీ, ఫీజియో థెరపీ, నాడీ సంబంధమైన సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి ఇక్కడ వైద్య సేవలు, థెరపీలు నిర్వహించి వాటిని సవరించే పద్ధతులు, మార్గాలు, శస్త్ర చికిత్సలు ద్వారా బాలల మెరుగైన ఆరోగ్యానికై కృషి చేయడం జరుగుతుందని వివరించారు. పుట్టిన వెంటనే బిడ్డ సమస్యను గుర్తించడం, ఎదుగుదల క్రమంలో ఏవైనా లోపాలు త్వరగా గుర్తించి కేంద్రానికి తీసుకు వస్తే ఎలాంటి సమస్యతో ఇబ్బంది పడుతోందో అని గుర్తించి తగు వైద్య సేవలు లేదా శస్త్ర చికిత్సలు ద్వారా సవరణ చేసి భవిష్యత్ లో ఇబ్బంది లేకుండా జీవించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆర్బిఎస్కె సమన్వయ అధికారి డాక్టర్ రఘుకుమార్ మాట్లా డుతూ డిఇఐసి కేంద్రం ద్వారా ఇప్పటివరకు 8మంది పిల్లలకు గ్రహణం మొర్రి, 5 మందికి గుండె సంబంధిత, ముగ్గురకు న్యూరల్ ట్యాబ్ డిఫెక్ట్, 9మందికి దృష్టి సమస్యలకు ఉన్నత ఆసుపత్రుల్లో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించడం జరిగిందని, అదేవిధంగా 1900 మందికి పైగా పిల్లలకు తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. డిఇఐసిలో పిల్లల వైద్య నిపుణులు డా . భరత్ చంద్ర, వైద్యాధికారి డా. లలిత పిల్లలకు ఆరోగ్య తనిఖీలు చేపడున్నారని అన్నారు.

15 నాటికి ఇ-పంట పూర్తి కావాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో ఇ-పంట సెప్టెంబరు 15 నాటికి పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. ప్రాథమిక రంగాలతో కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు స్వయంగా పంటను తనిఖీ చేసి ఇ-పంట నమోదు చేయాలన్నారు. లోపాలు ఉంటే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. డ్రోన్లను పెద్ద ఎత్తున ఉపయోగించుకోవాలని సూచించారు. తద్వారా పెట్టుబడి సొమ్ము తగ్గుతుందని అన్నారు. భూసార పరీక్షా కార్డులు జారీ చేయాలని తద్వారా అందులో సూచించిన మేరకు మాత్రమే ఎరువులు వినియోగించాలని ఆదేశించారు. సిసిఆర్ కార్డ్ దారులకు పంట రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు కేవలం రూ.6 కోట్లు మాత్రమే మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఉద్యాన శాఖ క్రింద జీడిమామిడి పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టాలని, మత్స్య శాఖ యూనిట్లు మంజూరు చేయాలని అన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రైతు బజార్లు అవసరం ఉందని అర్జీలు అందుతున్నాయని, వాటిపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పిఎసిఎస్ గిడ్డంగులను వినియోగించుకోవాలని సూచించారు. ఆదాయాన్ని ఆర్జించి పెట్టే వాణిజ్య పంటలను ప్రోత్సహించాలని అన్నారు. చెరువులలో మత్స్య వేట చేయుటకు ఆసక్తిగా ఉన్నవారికి ప్రోత్సహించాలని అన్నారు. కొత్త సొసైటీ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మత్స్య అవసరాలు గ్రామాల వారీగా గుర్తించాలని సూచించారు. పాఠశాలల ఆవరణలు, చెరువు గట్టు, ఇతర ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలని అటవీ శాఖను ఆదేశించారు. నగర వనాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా అటవీ అధికారి జివిపి ప్రసూన, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ వై. సత్యంనాయుడు, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్. మన్మథరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర్రాజు, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి వి. రాధాక్రిష్ణ, జిల్లా సేరికల్చర్ అధికారి ఎ. సాల్మన్ రాజు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎల్. అశోక్ కుమార్, ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఎ మురళీధర్, పిహెచ్ఓలు మని భూషణ్, ఎస్.వి గణేష్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జెఎల్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాధికారులు పనితీరు మారకపోతే కఠిన చర్యలు

ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ హెచ్చరిక

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : గిరిజన సంక్షేమాధికారుల పనితీరు మారకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ హెచ్చరించారు. ఎటిడబ్ల్యూలో పనితీరుపై అసహనం, ఆగ్రహం వ్యక్తం చేసారు. బుధవారం తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో 11 మండలాల సహాయ గిరిజన సంక్షేమాధికారులు, ఉప సంచాలకులు కార్యాలయం సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమాధికారులు ప్రమాదకర స్థితిలో ఉన్నారని చెప్పారు. ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆశ్రమ పాఠశాలల పర్యవేక్షణ గాడి తప్పుతోందన్నారు. జాంగుడ, బందవీధి సంఘటనలు ఎటిడబ్ల్యూఓల పనితీరు అద్దంపడుతోందన్నారు. మీ పిల్లలకు ఇలా జరిగితే ఊరుకుంటారాని ప్రశ్రించారు. ఆశ్రమ పాఠశాలలో ఉదయం మధ్యాహ్నం, సాయంత్రం పండుతున్న వంటల ఫోటోలను వాట్సాప్‌లో షేర్ చేయాలని ఆదేశించారు. పాడేరు ఐటిడిఏకు రాష్ట్రంలో చాలా మంచి పేరు ఉన్నాదని దానిని చెడగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.

అవినీతికి పాల్పడితే చర్యలు : ఫైళ్లు పంపడంలో జాప్యం చేయడం తగదన్నారు. ఉపసంచాలకులు కార్యాలయంలో ఫైళ్లు పంపడానికి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలున్నాయని, అటువంటి వారిపై కటినంగా వ్యవహరిస్తామన్నారు. ఉప సంచాలకులు కార్యాలయం సిబ్బందిపై ఫిర్యాదులు చాలా వస్తున్నాయన్నారు.

విద్యార్థుల పొట్ట కొట్టవద్దు : ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలని అన్నారు. మెనూ అమలుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. విద్యార్థుల పొట్ట కొట్ట వద్దని హితవు పలికారు. ఆశ్రమ పాఠశాలలో పేద విద్యార్థులు చదువుకుంటారని వారికి తగిన పోషకాహారం అందించాలన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, 11 మండలాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసిస్టుకు, శానిటరీ వర్కర్‌కు షోకాజ్ నోటీసులు : కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న శానిటరీ వర్కర్‌కు, ఫార్మసిస్టుకు షోకాజ్ నోటీసు జారీ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ డి ఎం&హెచ్ ఓ డా. జమాల్ భాషను ఆదేశించారు. హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాజరు పట్టి, స్టాక్ రిజిస్టర్, ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు. అదేవిధంగా రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పారిశుధ్య నిర్వహణ, మందుల పంపిణీ కేంద్రాలను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడం పట్ల శానిటరీ వర్కర్ పై మండిపడ్డారు. అదేవిధంగా మందులు అస్తవ్యస్తంగా పడేయడం పట్ల అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్ వారిద్దరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ముందుగా గడుకుపల్లి దగ్గరకు చేరుకున్న కలెక్టర్ అక్కడ స్థానికంగా ఇసుకను అనుమతి లేకుండా త్రవ్వటం చూసి, అక్కడికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఇసుక త్రవ్వటానికి అనుమతి ఉందని అక్కడ నుండి మాత్రమే త్రవ్వాలని సూచించారు. అనంతరం నక్కపల్లిలో నిర్మించనున్న ఈఎంఆర్ఎస్ పాఠశాల స్థలాన్ని సందర్శించి, ఆ స్థలం లోపల గా ఉండటం పట్ల ప్రధాన రహదారిని ఆనుకొని స్థలం ఇస్తే పాఠశాల నిర్మాణం చేపడతామని రైతులను విజ్ఞప్తి చేశారు. రైతులు అందుకు సమ్మతిస్తూ, గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. ఆ ప్రాంతంలో సుమారు 40 నుండి 60 ఎకరాల ఖాళీ స్థలాన్ని గమనించిన కలెక్టర్ అక్కడ సిల్వర్ ఓక్, పెప్పర్ పెంచడం ద్వారా లబ్ధి పొందాలని రైతులను సూచించారు. అనంతరం గిరిజన సంక్షేమబాలుర పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో అమలు చేస్తున్న మెనూ, విద్యా బోధనపై విద్యార్థులతో ఆరా తీశారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు.

పెదబోగిలలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం : అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందజేసివారిలో రక్తహీనత తొలగించడంతో పాటు ఆరోగ్యాన్ని మెరుగుపరచాలని సర్పంచ్ తేరేజమ్మ ఎంపీటీసీ గౌరీ, కుసుమకుమారి, ఐసీడీఎస్ సూపర్వైజర్ పూర్ణిమలు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పెదభోగిల గ్రామ పంచాయతీలో పది అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమంగూర్చి వివరించి, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు గూర్చి, పోషకాహార వారోత్సవాలు గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రామలక్ష్మి, సునీత, శైలజ, లక్ష్మీ, సువర్ణకుమారి, సీతామహాలక్ష్మి, రమాదేవి, సుజాత సుగుణలతోపాటు సహాయ కార్యకర్తలు, ఏఎన్ఎం కుమారి, ఎంఎల్‌హెచ్‌పి సునీత, ఆశాకార్యకర్తలు సంతోషి, బాలమ్మ, సత్యవతి, పార్వతి, అరుణతోపాటు తల్లులు, గర్భిణీలు, బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

మట్టి గణపతి ప్రతిమలు పంచిన బీజేపీ శ్రేణులు

విశాలాంధ్ర- రాజవొమ్మంగి : బీజేపీ అధ్యక్షుడు తాము సూరిబాబు ఆధ్వర్యంలో బుధవారం 300 వినాయక మట్టి ప్రతిమలను పంచారు. మండలంలో రాజవొమ్మంగి, వట్టిగెడ్డ, దోనెలపాలెం, జడ్డంగి గ్రామాలలో పంచినట్లు ఆయన తెలిపారు, బిజెపి అరకు పార్లమెంట్ కన్వీనర్ బివి భారతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు సూరిబాబు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రమణి, జనసేన అధ్యక్షుడు బోదిరెడ్డి త్రిమూర్తులు, బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ,పోలీస్ అధికారులకు హ్యాట్సాఫ్

విశాలాంధ్ర-జీకే వీధి : జీకే వీధి మండల రెవెన్యూ, పోలీస్ అధికారులకు హ్యాట్సాఫ్ అని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి నాయకులు అభినందనలు తెలిపారు.జికె వీధి సెంటర్లో 1/70 చట్టానికి వ్యతిరేకంగా ఒక గిరిజనేతరాలైన భద్రచలం జయ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి, ఇల్లు కట్టుకొని తిరిగి ఒక గిరిజనుడ్ని బినామీగా పెట్టి గిరిజనేతరుడికి ఆ ఇంటిని అమ్ముతున్నట్లు తెలిసి జికె వీధి మండల తహశీల్దార్ కి ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి గత సంవత్సరం నవంబర్ నెల 30 వ తారీఖున ఫిర్యాదు చేయడం జరిగింది.ఆ పిర్యాదు మీద విచారణ చేపట్టగా మధ్యలో సాధారణ పార్లమెంట్,అసెంబ్లీ ఎన్నికలు రావడంతో రెవెన్యూ సిబ్బందికి ఖాళీ లేకపోవడంతో ఆ ఇంటిపై విచారణ నిలిపివేయడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి గత వారం జికె వీధి మండల ఉప తహశీల్దార్, రెవెన్యూ అధికారులను కలిసి గతంలో ఫిర్యాదు చేసిన వినతి పత్రాన్ని చూపించగా వెంటనే విచారణ చేపట్టి ఈనెల రెండవ తారీఖున సంబంధిత ఆక్రమ ఇంటిని సీజ్ చేయడం జరిగిందినీ ఈ విషయం పట్ల ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి,ఆదివాసీ ప్రజా సంఘాలు, కూటమి నాయకులు,ప్రతిపక్ష పార్టీ నాయకులు,ఆదివాసి ప్రజలు జికె వీధి మండల డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ అధికారులు,సిబ్బంది మరియు పోలీసు అధికారుల పనితీరు హ్యాట్సాఫ్ అని అభినందనలు తెలియజేశారు. ఇలాగే మండలంలో ఉన్న మిగతా అక్రమ నిర్మాణాలను సీజ్ చేసి విచారణ చేపట్టి అక్రమదారులపై ఎల్ టి ఆర్ కేసులు పెట్టాలని కోరారు.

విశ్వ సముద్ర గ్రూప్‌కి డైవర్స్ ఇంపాక్ట్ ఇన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ అవార్డు

విశాలాంధ్ర-పాడేరు: భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ, విశ్వ సముద్ర గ్రూప్‌కు చెందిన ఫ్లాగ్‌షిప్ కంపెనీ అయిన విశ్వ సముద్ర ఇంజినీరింగ్‌కి డైవర్స్ ఇంపాక్ట్ ఇన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ అవార్డు లభించింది. ఈ మేరకు ఢిల్లీలో జరిగిన ఏబీపీ లైవ్ ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కాన్‌క్లేవ్ 2024 రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా సంస్థ తరపున విశ్వ సముద్ర గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివదత్ దాస్ అవార్డును అందుకున్నారు. రహదారి నిర్మాణాలు, సముద్ర నిర్మాణాలు, నీటిపారుదల ప్రాజెక్టులు మరియు విమానాశ్రయ రన్‌వేలను కలిగి ఉన్న కంపెనీ పోర్ట్‌ఫోలియో అంతటా సంక్లిష్ట ప్రాజెక్టులను నిర్వహించడంలో విశ్వ సముద్రం యొక్క ప్రావీణ్యాన్ని ఈ అవార్డు గుర్తించింది. అత్యాధునిక సాంకేతికతలు మరియు స్థిరమైన అభ్యాసాలను సజావుగా ఏకీకృతం చేయడం ద్వారా, విశ్వ సముద్ర గ్రూప్ స్థిరమైన మరియు సాంకేతిక అభివృద్ధి యొక్క విస్తృత లక్ష్యానికి సహకరిస్తూ మౌలిక సదుపాయాల రంగం యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను పరిష్కరించే సామర్థ్యాన్ని ప్రదర్శించింది. ఈ విభాగంలోని గుర్తింపు వివిధ రంగాలలో టర్న్‌కీ ప్రాజెక్ట్‌లను అందించడంలో కంపెనీ యొక్క నిబద్ధతను హైలైట్ చేస్తుంది. రోడ్లు, పోర్ట్‌లు, రోప్‌వేలు, మెట్రోలు, భవనాలు, వంతెనలు, టన్నెల్స్ వంటి నిలువు వరుసలలో విభిన్నమైన సేవలను కలిగి ఉన్న ప్రపంచంలోని అతి తక్కువ మౌలిక సదుపాయాల కంపెనీలలో తాము ఒకటిగా ఉన్నందున ఈ గుర్తింపును లభించిందని శివదత్ అన్నారు.

పి ఆర్-1 యాప్‌లో అన్ని అంశాలు పొందుపరచాలి

డివిజనల్ పంచాయతీ అధికారి నాగభూషణరావు

విశాలాంధ్ర-సీతానగరం : గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ ఆదేశాల మేరకు పి ఆర్-1 యాప్లో నిర్దేశిత అంశాలన్నింటిని నేటిలోగా పొందుపరచాలని డివిజనల్ పంచాయతీ అధికారి నాగభూషణ రావు పిలుపునిచ్చారు బుధవారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సచివాలయం సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. పంచాయతీల్లో ప్రభుత్వ ఆదేశాలు సూచనల మేరకు అన్ని అంశాలను సక్రమంగా సకాలంలో నమోదు పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, బ్లీచింగ్ చల్లించాలని, స్ప్రే చేయించాలని, ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఇదిలాఉండగా చినబోగిల, బగ్గందొరవలస గ్రామాల్లో పారిశుధ్యం తొలగించే పనులను నిర్వహించినట్లు సర్పంచులు శ్రీనివాసరావు నారాయణరావు కార్యదర్శులు మనోహర్ శ్రీనివాసరావు తెలిపారు. చినబోగిల గ్రామంలో స్మశాన వాటికవద్ద డొంకలు, తుప్పలను జెసిబితో తొలగించినట్లు తెలిపారు. బగ్గందొరవలసలో స్ప్రేయింగ్ చేసినట్లు తెలిపారు.తమతోపాటు వైద్య సిబ్బంది కూడా పాల్గొన్నారు తెలిపారు.

విద్యార్థికి హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందనలు

విశాలాంధ్ర-సీతానగరం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యనభ్యసించిన అప్పయ్యపేటకు చెందిన పువ్వల.రుష్యేంద్ర ఐఎటి -2024లో జాతీయ స్థాయి ర్యాంక్ 13,342 మరియు కేటగిరీ ర్యాంక్ 74 సాధించడం ద్వారా ఐ.ఈ.యస్.ఆర్. (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ రీసెర్చ్) పూనె సంస్థనందు ఐదు సంవత్సరాల డ్యూయల్ కోర్స్ బి ఎస్ మరియు ఎం ఎస్ కు సెలెక్ట్ కాబడినందుకు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్లా ప్రసన్నలక్ష్మి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పలగర శ్రీదేవి, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. ఈఅబ్బాయి 2020-21 ఇన్స్పైర్ మనక్ జిల్లాస్థాయి పోటీలో గైడ్ టీచర్ గంట.సోమశేఖరరావు గైడెన్స్‌లో పాల్గొనడం జరిగిందన్నారు. విద్యార్థి సైన్సు పట్ల ఆసక్తిని కనపరచడం గమనించిన సైన్స్ ఉపాధ్యాయులు సోమశేఖరరావు విద్యార్థిని మరింత ప్రోత్సాహించడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇదిలా ఉండగా తమపాఠశాల నుండి ఇద్దరు ఉపాధ్యాయులు పిడి ఎం శ్రీనివాసరావు, బయోలాజికల్ సైన్స్ టీచర్ గంట సోమశేఖరరావులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారని తెలియజేస్తూ వారి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులంతా వారిని అభినందించారన్నారు.

వరదలు రావచ్చు -ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-వి.ఆర్. పురం. : గోదావరి శబరి నదుల వరదల వలన ముంపునకు గురైన చింతరెగుపల్లి, శ్రీరామగిరి, జీడిగుప్ప గ్రామాలలో చింతూరు సబ్-కలెక్టరు, రంపచోడవరం (గోదావరి శబరి వరదల ప్రత్యేక అధికారి, వి.ఆర్.పురం మండలం) అపూర్వ భరత పర్యటించి గోదావరి- శబరి వరద పరిస్థితులను గ్రామస్తులకు సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు. భద్రాచలము వద్ద గోదావరి నీటిమట్టం పెరగవచ్చునని క్రమముగా వరద నీటి మట్టము సిడబ్ల్యుసి వారి ముందస్తు అంచనాల ద్వారా తెలియవస్తున్నదని ప్రజలందరూ అప్రమత్తముగా ఉండి ఎటువంటి ప్రాణ నష్టము జరగకుండా జాగ్రత వహించవలసినదిగా గ్రామస్తులకు తెలియజేశారు. వారికి అవసరమైన సహాయం అందించాలని అధికారులను ఆదేశించినారు. ప్రభుత్వం వైపు నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలలో తాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించలని అధికారులను ఆదేశించియున్నారు. వరద బాధితులకు అవసరమైన సహాయం అందించేందుకు అధికారులు నిరంతరం పని చేస్తున్నారని, గోదావరి- శబరి వరద సంబంధిత సమాచారము కొరకు సహాయము కొరకు తహశీల్దారు వారి కార్యాలయము వి.ఆర్.పురం నందు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ నెం. 7331179088, 24/7 కాల్ చేయవచ్చునని తేలియపరచినారు. ఈ కార్యక్రమము నందు తహశీల్దారు, ఎంపిడిఓ, సిఐ ఏటపాక, మెడికల్ ఆఫీసర్ రేఖపల్లి మరియు జీడిగుప్ప, ఏఈ ఆర్ డబ్ల్యుఎస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జిసిసి మేనేజర్ రాజారెడ్డి సన్మాన సభ

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మండల కేంద్రంలో జిసిసి కార్యాలయం వద్ద బుధవారం నాడు జిసిసి మండల సిబ్బంది చేత మేనేజర్ ముర్ల నరసింహో రాజా రెడ్డి ఉద్యోగ విరమణ చేసి సందర్భంగా వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిబ్బంది కుటుంబ సభ్యులు దుస్సాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సభలో జిసిసి డిఎం మాట్లాడుతూ జిసిసి మేనేజర్ గా ఎంతో మందికి ఆయన సేవలు గుర్తిండిలాగా పనిచేశారని ప్రతి ఒక్కరు రాజారెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ఇంతవరకు నాతో కలిసి పని చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ నాతో సహకరించి అన్ని విధాల చేదోడువాదోడుగా ఉన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి కుటుంబ సభ్యులు జిసిసి సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

విడివికెల కార్యకలాపాలు పెరగాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : వన్ దన్ వికాస్ కేంద్రాల కార్యకలాపాలు పెరగాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో జీవనోపాదుల కార్యక్రమా లపై సంబంధిత శాఖల అధికారులతో బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. వన్ దన్ వికాస్ కేంద్రాలు (విడివికె) జిల్లాలో లభ్యం అవుతున్న అన్ని పంటలు కొనుగోలుతో పాటు పాడిపశువుల నిర్వహణ, దర్జీ పని, సివిల్ కాంట్రాక్ట్ పనులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ వంటి బహుముఖ పనులు చేపట్టవచ్చని అన్నారు. ఖాతాల నిర్వహణలో మంచి శిక్షణ ఇవ్వాలని సూచించారు. సంబంధిత రికార్డుల నిర్వహణలో నైపుణ్యం ఉండాలని ఆదేశించారు. విడివికెలు పంట ఉత్పాదక సంఘాలు (ఫాం ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్) గా రూపాంతరం చెందవచ్చని చెప్పారు. విడివికెలను సంఘటిత రంగంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ను ఆదేశించారు. జిల్లాలో జీవనోపాధుల కార్యక్రమాలు సంబంధిత విభాగాలు అన్ని సమన్వయంతో చేపట్టాలని సూచించారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ అన్ని సమన్వయం చేయాలన్నారు. ఐటిడిఎ, జిల్లా పరిశ్రమల శాఖ, నాబార్డు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖ, మెప్మా, చేనేత - జౌళి శాఖ తదితర విభాగాలు తమ పరిధిలో ఉపాధి అవకాశాల కల్పనను అన్ని వనరులు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా మహిళలకు ఆసక్తి గల రంగాల్లో శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. శిక్షణా కార్యక్రమాలు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించాలని స్పష్టం చేశారు. ఒక జిల్లా - ఒక ఉత్పత్తి (వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్) క్రింద సవర కళలలో శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆసక్తి గల యువతకు ఎక్కువ సంఖ్యలో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు త్వరగా చర్యలు చేపట్టాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ను ఆదేశించారు. జీవనోపాధులలో భాగంగా ప్రతి వారం కొన్ని ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం, జాబ్ మేళాలు ఎక్కువగా నిర్వహించడం, అన్ని దుకాణాలకు మన ఉత్పత్తులు సరఫరా చేయడం వంటి కార్యక్రమాలు జరగాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఆకాంక్ష, ఆమోద బ్రాండ్ లతో జరుగుతున్న ఉత్పాదనలు భారీ స్థాయికి చేరాలని తద్వారా జీవనోపాధికి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. సభ్యులు, సంఘాల ఆర్థిక, సామాజిక కార్యక్రమాల్లో వచ్చిన మార్పులను డాక్యుమెంటేషన్ చేయాలని సూచించారు. నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి డి.ఎస్ దినేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫాం ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ల ద్వారా రెండు వేల మందికి జీవనోపాధులు కల్పించుటకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఆశావహ బ్లాక్ క్రింద భామిని మండలంలో రెండు వందల మందికి జీవనోపాధులు కల్పించుటకు అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ వై. సత్యం నాయుడు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి యు. సాయికుమార్, జిల్లా పరిశ్రమల అధికారి ఎంవి కరుణాకర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జెఎల్ఎన్ మూర్తి, పార్వతీపురం ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఎ. మురళీధర్, పిఎంయు నోడల్ అధికారి పి. లక్ష్మీకాంత్, చేనేత జౌళి శాఖ ఎడిఓ ఎస్. రమణ తదితరులు పాల్గొన్నారు.